క్లుప్తంగా

పోలీసు భద్రత స్కీమ్‌తో భరోసా



చెక్కు అందజేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సూర్యాపేటటౌన్ : పోలీసు భద్రత పథకం పోలీసు సిబ్బంది కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. సూర్యాపేట పట్టణ పీఎస్‌లో పని చేస్తున్న ఏఎస్‌ఐ అంజయ్య ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా గురువారం అంజయ్య కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా నగదు చెక్కును అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడారు. సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందజేయాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భానుపురి : జిల్లా కేంద్రానికి సమీపంలోని కేసారం, కుసుమవారి గూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు త్వరగా అందించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి మూడేళ్లు అవుతున్నా ఇంతవరకు లబ్ధిదారులకు అందించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు నిమ్మల ప్రభాకర్, పి.కృష్ణ, నవీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

నిధులు అందించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేస్తున్న వేముగంటి సుధాకర్‌రావు

మద్దిరాల : కుక్కడం గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వేముగంటి సుధాకర్‌రావు, మాజీ సర్పంచ్ ముక్కాల వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, గ్రామస్తులు భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్దెల భిక్షపతి, ఎల్లు శ్యాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెం విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంక్



శ్రావణి

అర్వపల్లి : టీజీపీఎస్సీ విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన నిరుపేద పొట్టిపాక లింగయ్య-ధనమ్మల రెండో కుమార్తె పొట్టిపాక శ్రావణి భౌతికశాస్త్రం నందు రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంక్ సాధించింది. కాగా గతంలో ప్రకటించిన గ్రూప్ - 4 ఫలితాల్లో జిల్లాలో 19వ ర్యాంక్ సాధించింది. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ విద్య రెండవ సంవత్సరం చదువుతోంది. శ్రావణి రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల పలువురు అభినందించారు.

పీఓడబ్ల్యూ సభ్యత్వ నమోదు

నూతనకల్ : మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ అన్నారు. గురువారం చిల్పకుంట్ల గ్రామంలో నిర్వహించిన పీఓడబ్ల్యూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో స్త్రీ, పురుషులు సమాన బాధ్యతగా మెలగాలని ఆమె కోరారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు పులుసు శ్రీలత, జయసుధ, మున్నా మమత, కొప్పుల రామతార, ఎం.అనిత, గుండెబోయిన స్వరూప, పులుసు మమత, సుజాత, అనిత పాల్గొన్నారు.



నూతనకల్ : సభ్యత్వ నమోదులో పాల్గొన్న పీఓడబ్ల్యూ నాయకులు

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది



పెన్‌పహాడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

తుంగతుర్తి : జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కుటుంబ నియంత్రణ పాటించాలని హెచ్ఈఓ సముద్రాల సూరి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం అన్నారంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. దేశ జనాభాను అరికట్టడంలో వైద్యశాఖ ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీతారాణి, ఉపాధ్యాయులు రేణుక, లక్ష్మయ్య, దేవేందర్, నరేందర్, సోమయ్య వైద్య సిబ్బంది గాజుల సోమయ్య, నర్సింహాచారి, యాదగిరి, ఏఎన్ఎంలు రజిత, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పద్మ, లీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ పోటీలు

సూర్యాపేటటౌన్ : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జవహర్ బాలభవన్‌లో గురువారం 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. స్త్రీ సాధికారత- స్వశక్తురాలు, జనాభా సమతుల్యతను నిర్ధారించుకోవడం, జనాభా నియంత్రణ ద్వారా మెరుగైన ప్రపంచం, ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడం అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 33 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి జనాభా విద్యా విభాగం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ దేవరశెట్టి జనార్దన్, డ్రాయింగ్ మాస్టర్ ఎల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ, ఝాన్సీ రాణి, రంగారావు, చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రపంచ జనాభా దినోత్సవం, సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మల్లెల వందన మాట్లాడారు. జనాభా పెరుగుదల వల్ల తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపాకుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు సమతారాణి, మణికంఠ రాజ్, శిరీష, నర్సింహారెడ్డి, విజయ్, శ్రీలత, రమాదేవి, వెంకటమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్వపల్లిలో గురువారం వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, సూపర్‌వైజర్ లలిత, స్టాఫ్‌నర్స్ సునీత, హెల్త్ అసిస్టెంట్లు కుంభం వీరయ్య, శ్రీనివాస్, ఏఎన్ఎంలు రమణ, సరస్వతి, సైదమ్మ, నాగరాణి, ఊర్మిళ, శ్వేత, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణకు కృషి చేయాలి

నూతనకల్ : ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించి జనాభా నియంత్రణకు కృషి చేయాలని మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ తారమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కుటుంబ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి స్రవంతి మాట్లాడారు. ప్రజలను చైతన్యపర్చి జనాభా స్థిరీకరణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ అనంతలక్ష్మి, హెచ్ఈఓ శ్రీనివాస్, వెంకటరమణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



తుంగతుర్తి : అన్నారంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



అర్వపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



నూతనకల్‌లో ర్యాలీ..

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆత్మకూర్(ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గురువారం ఆత్మకూరు పోలీసులు పట్టుకున్నారు. మోతె మండలం కూడలి నుంచి చివ్వెంలకు అనుమతి లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా తుమ్మల పెన్‌పహాడ్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని మామిండ్లమడవ గ్రామంలో గురువారం విద్యుదాఘాతంతో గేదె మృతి చెందింది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గాడ్దుల లింగయ్య వ్యవసాయ భూమి పాలేరు వాగుకు సమీపంలో ఉండడంతో పాడిగేదె వాగు దాటుతుండగా తెగిపడిన విద్యుత్‌వైరుకు తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి గేదె మృతి చెందింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

బిల్డర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

సూర్యాపేట : భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం పట్టణంలోని ట్రిబుల్ ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పంతంగి దశరథ, అధ్యక్షుడిగా కాతో జు శంకర్, ఉపాధ్యక్షుడిగా ముశం హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె అబ్దుల్ రహమాన్, సహాయ కార్యదర్శిగా నల్లగుంట్ల సాయి మేఘన మోహన్, కోశాధికారిగా ఓరుగంటి సంతోష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడారు. బిల్డర్లకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని తెలిపారు.

చదువు.. ఆత్మగౌరవం పెంచుతుంది



సూర్యాపేట : కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ రమేష్‌రెడ్డి



విద్యార్థులకు పరుపులు అందజేస్తున్న రమేష్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : చదువే మన ఆయుధమని, అది మన గౌరవాన్ని పెంచుతుందని తెలంగాణ రాష్ట్ర టూరిజం అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం స్ప్రెడ్ ఇండియా సంస్థ, సెన్‌ఫ్లెక్స్, సెంచూరి ఆర్థిక సహకారంతో సూర్యాపేట మండలం ఇమాంపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు పరుపులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు, తమ ప్రాంతాలకు మంచి పేరు తేవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్టమొదటగా ఈ పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, జ్యోతి కరుణాకర్, ధరావత్ వెంకన్న నాయక్, గట్టు శ్రీనివాస్, జానకి రాములు, నేరెళ్ల మధు, ఫారుక్, పిల్లల రమేష్ నాయుడు, తండు శ్రీనివాస్, కుంచం అంజయ్య, స్వామి నాయుడు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రమేష్‌రెడ్డి

సూర్యాపేట : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి గురువారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను అందజేశారు. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై చర్చించారు.

తూముకు మరమ్మతు చేపట్టాలని వినతి

అర్వపల్లి : అర్వపల్లి శివారులో అర్వపల్లి-పర్సాయపల్లి మధ్య ఎస్సారెస్పీ 71డీబీఎం కాలువ తూమును పునరుద్ధరించి చెరువులు, కుంటలకు నీళ్లు అందించాలని స్థానిక రైతులు గురువారం నీటి పారుదల శాఖ ఏఈ హరిస్వరూప్‌కు అర్వపల్లిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తూము పరిధిలోని నీలంవారికుంట, కొత్తకుంట, తీగలచెరువు, నల్లచెరువు, బోగంవారి కుంటలకు కొన్ని నెలలుగా నీళ్లు రావడంలేదన్నారు. ఈ తూమును కొంతమంది పూడ్చివేశారని తెలిపారు. వెంటనే తూముకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూసీ ప్రాజెక్టు మాజీ చైర్మన్ అలువాల వెంకటస్వామి, బైరబోయిన మహరాజు, మామిడి శ్రీనివాస్, ఎం.రాజు, సంతోష్, నరేష్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవాలి

మద్దిరాల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతోపాటు ప్రాథమికోన్నత పాఠశాలను, గ్రామ పంచాయతీ భవనంను కబ్జా చేసుకొని కొంతమంది రైతు బంధు, బ్యాంకుల్లో రైతు రుణమాఫీ పొందుతున్నారని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వహీద్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అక్రమ పట్టాలను రద్దు చేసి సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య, బి.ఎల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

చివ్వెంల : సిద్ధిపేట బార్ అసోసియేషన్ న్యాయవాది ఎం.రవికుమార్‌పై ఏఎస్‌ఐ దాడిని నిరసిస్తూ గురువారం సూర్యాపేట బార్ అసోసియేషనన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. న్యాయవాదులపై దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని ఝెడల ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దపుకు మల్లయ్య, కోశాధికారి ధరావతు వీరేష్ నాయక్, మీలా రమేష్, దాసరి వెంకటేశ్వర్‌రావు, పరిదొద్దీన్, దోరపల్లి రమేష్, పత్తిపాక శ్రీనివాస్‌రావు, కంచర్ల సతీష్, సోమేశ్వర్, మారపాక వెంకన్న, ప్రకాశ్, శ్రీనివాస్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : న్యాయవాది రవికుమార్‌పై ఏఎస్ఐ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కోర్టు విధులను బహిష్కరించి మాట్లాడారు. కొత్త చట్టాలు వచ్చిన తరుణంలో న్యాయవాదులపై పోలీసుల దాడులు పెరిగాయని అన్నారు. అకారణంగా దాడి చేసిన ఏఎస్‌ఐని తక్షణమే సస్పెండ్ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. న్యాయవాదిపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమావత్ ఫుల్ సింగ్ నాయక్, న్యాయవాదులు రణధీర్, ప్రతాప్, రాజారాం, అనిల్‌కుమార్, చంద్రమౌళి, నాగరాజు, వేణురాజ్ తదితరులు పాల్గొన్నారు.



కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలి

భానుపురి : మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మహిళలకు అనేక రకాల పథకాలు అమలు చేస్తామని వాగ్దానాలు చేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ.2500 చొప్పున ఆర్థికసాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకురాలు మూటకట్ల జయమ్మ, నాయకులు ఐతరాజు పద్మ, మమత, నరసమ్మ, శ్రీదేవి, కల్పన పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం సభ్యులు

స్కాలర్‌షిప్‌కు ఎంపిక



కళ్యాణి



మమత

తిరుమలగిరి : మానవ వనరుల అభివృద్ధి శాఖ స్కాలర్‌షిప్‌కు ఇద్దరు మోడల్ స్కూల్ విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. పాఠశాలకు చెందిన సీహెచ్.కళ్యాణి, కె.మమతలు ఇంటర్మీడియట్‌లో మంచి ప్రతిభ కనబరిచినందుకు ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



అర్వపల్లి : రామన్నగూడెం పాఠశాలలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న హెచ్ఎం



పెన్‌పహాడ్ : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు



నాగారం : డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో..

అర్వపల్లి : రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల నుంచి పదోన్నతిపై వెళ్లిన విజయలక్ష్మి, బదిలీ అయిన శైలజలను గురువారం పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు చిప్పలపెల్లి ధర్మయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు బి.నీరజ, జి.సుధారాణి, ఎన్.వెంకన్న, అంగన్‌వాడీ టీచర్ అనిరెడ్డి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన యుగేందర్, సుజాత, విజయలక్ష్మి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మైబెల్లి, వెంకటేశ్వర్లును గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రమీల, ప్రధానోపాధ్యాయులు వస్రాం మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగమణి, జ్ఞాన్ సుందర్, భాస్కర్, ప్రభాకర్, సురేష్, ధర్మేష్, సుగుణ, ఖాజామోహినోద్దీన్ పాల్గొన్నారు.

నాగారం : డి.కొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ధారం నాగరాజు, ఎల్. సుగుణ, బి.రామచంద్రయ్యలను, పదోన్నతి పొందిన ఎస్. అవిలేనులను గురువారం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జానకి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని, ఎక్కడికి వెళ్లినా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.జానకి, జి.లక్ష్మణ్, ఉపాధ్యాయులు వీరయ్య, హేమమాలిని, సుధాకర్, జానకిరాములు, వెంకటరమణశాస్త్రి, లింగయ్య, అవిలయ్య పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీటీమ్



మాట్లాడుతున్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్

చివ్వెంల : మహిళల భద్రత కోసమే షీటీమ్‌లను ఏర్పాటు చేసినట్లు షీటీమ్ ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీటీమ్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికలు పాఠశాలకు వచ్చే సమయంలో ఆకతాయిలు ఏమైన అంటే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. సమాజంలో మహిళలు, బాలికలు ధైర్యంగా జీవించేందుకు షీటీమ్ పనిచేస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్ బృందాలను ఏర్పాటు చేసి మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల ఎస్ఐ రత్నం, హెచ్ఎం కళారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల పరిశీలన



యండ్లపల్లిలో పంటను పరిశీలిస్తున్న అధికారులు



తిరుమలగిరి : మాలిపురంలో..

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని యండ్లపల్లి గ్రామంలో పలువురు రైతులు సాగు చేసిన ఆరుతడి పంటలను మండల వ్యవసాయ అధికారి దినకర్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మి అనూష, రైతులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మాలిపురంలో పత్తి పంటలను కేవీకే శాస్త్రవేత్త జి.నరేష్, గుండాల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంట తెగుళ్ల నివారణకు జాగ్రత్తలను వివరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

తిరుమలగిరి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లాజర్‌కు గురువారం పలువురు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెండింగ్ వేతనాలను చెల్లించాలని, జీఓ 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బక్కయ్య, నాగయ్య, సైదులు, మహేష్, శోభ, బద్రి, కమాల్ పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

పాఠశాలల అభివృద్ధికి కృషి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఎంతో కృషి చేస్తుందని ఆ ఫౌండేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ అన్నారు. కుంచమర్తి ప్రాథమిక పాఠశాలలో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎలిమినేటి విద్యాసాగర్, సుగుణ, పేరెల్లి ఉపేందర్ పాల్గొన్నారు.



నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న దాతలు

సీఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

అర్వపల్లి : పర్సాయపల్లి గ్రామానికి చెందిన పంది యల్లయ్య కాలు ఆపరేషన్ కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.75 వేలు మంజూరు చేయించారు. సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ కాపీని ఎమ్మెల్యే కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు మందుల సూర్యకిరణ్ గురువారం యల్లయ్య కుటుంబీకులకు అందజేశారు.

సంక్షిప్త సమాచారం

ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం వెలిశాల క్రాస్ రోడ్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలి మంటలు వ్యాపించిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ పేలి ఒకేసారి మంటలు వచ్చాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ పేలిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

సబ్‌పోస్టు మాస్టర్‌కు సన్మానం

అర్వపల్లి : అర్వపల్లి సబ్‌పోస్టు మాస్టర్ ఎంఏ షకీల్ నల్లగొండ జిల్లా వేములపల్లి ఎస్పీఎంగా బదిలీ కావడంతో గురువారం అర్వపల్లిలో బీపీఎంలు, ఏబీపీఎంలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీపీఎంలు రామాచారి, బి.నవీన్, గోపి, కె.నవీన్, ఏబీపీఎంలు మహేష్, యాకూబ్, మదార్‌హుస్సేన్, గౌస్, గోపి, సురేష్, జావీద్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.